క్లుప్తంగా

వైఎస్సార్ సీపీకి అండగా ఉంటాం

తాళ్లపూడి(కొవ్వూరు): కొవ్వూరు నియోజకవర్గంలో జరిగిన కోటి సంతకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు విజయసారథి పాల్గొన్నట్టు తెలిపారు. వైద్య విద్యను పేద ప్రజలకు దూరం చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు తిప్పికొట్టాలని అన్నారు. వైఎస్సార్ సీపీకి ఎల్లప్పుడూ క్రైస్తవులందరూ అండగా ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజా, కొవ్వూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆనంద్ విజయకుమార్, అధ్యక్షులు రెవ. సుకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



మహేష్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

తాళ్లపూడి: స్థానిక కరిబండి విద్యా సంస్థల ఆధ్వర్యంలోని ఎస్‌కేజీఆర్ అండ్ ఎస్ఎస్‌కే జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ ఎంపీసీ చదువుతున్న వేగేశ్వరపురం వాసి దూపాని మహేష్ అండర్–19 సీనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల 8న పెదవేగిలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో కెప్టెన్‌గా ఉత్తమ ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాడు. మహేష్‌ను కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాథ్ స్వామి, ప్రిన్సిపాల్ పి.మురళి, అధ్యాపకులు డి.మాధవరావు, రాజ్‌పాల్, శ్రీధర్, ఎం.సత్యనారాయణ తదితరులు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



అనసూయ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు శ్రీనివాసనాయుడు, వెంకట్రావు

తాళ్లపూడి(కొవ్వూరు): మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కేంద్ర కమిటీ నాయకులు జీఎస్ రావు సోదరి పోతుల అనసూయ శుక్రవారం కొవ్వూరులో మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించారు. నిడదవోలు వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడుకు మేనత్త. పార్టీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాష్ట్ర ఇంటెక్చువల్ ఫోరం కార్యదర్శి బండి అబ్బులు, రాష్ట్ర కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, నల్లాకుల సత్యనారాయణ, నియోజకవర్గ లీగల్ సెల్‌కార్యదర్శి కవలల నాగేశ్వరావు, చాగల్లు ఎంపీపీ మట్టా వీరా స్వామి, గెగ్గం సాయిబాబా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

తాటాకిల్లు దగ్ధం

నల్లజర్ల: ప్రకాశరావుపాలెంలో శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి ఒక తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఊర మహంకాళి గ్రామ సచివాలయం వెనుక ఓ తాటాకింటిలో నివాసం ఉంటోంది. ఆమె ఇంటి వద్ద లేని సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇంట్లోని సామగ్రి, బట్టలు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుకున్న తాడేపల్లిగూడెం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను వ్యాపించకుండా అదుపు చేశారు. రూ.50వేలకు పైగా నష్టం జరిగి ఉంటుందని తెలిపారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై పోరుబాట

- వైఎస్సార్ సీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి వనిత
- రచ్చబండ ద్వారా కోటి సంతకాల సేకరణ
- నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ

నల్లజర్ల: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకునేంత రచ్చబండ ద్వారా కోట సంతకాల కార్యక్రమం ఆపేది లేదని వైఎస్సార్ సీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి తానేటి వనిత అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కన్వీనర్ వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ హయాంలో 17 వైద్యకళాశాలలను తీసుకువస్తే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తోందన్నారు. పీపీపీ విధానంలో దాదాపు రూ.లక్షల కోట్లు విలువ చేసే వైద్య కళాశాలు, వేలాది ఎకరాల భూములను తన అనుయాయులకు కట్టబెట్టేందుకు చంద్రబాబు చేస్తున్న చీకటి భాగోతాన్ని మనమంతా నిలదీయాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అక్టోబరు 11వతేదీ నుంచి నవంబరు 22వ తేదీ వరకు కోటి సంతకాల సేకరణ, 28న ప్రతి నియోకవర్గంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని పార్టీ పిలుపు ఇచ్చిందన్నారు. గ్రామ కమిటీలు పూర్తి చేయాలని, బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టాలని, ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు తెలియజెప్పి ప్రజల మద్దతు కోరాలని కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాలన్నీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను నాయకులతో కలసి ఆమె ఆవిష్కరించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన మాజీ జెడ్పీటీసీ సభ్యులు బంక అప్పారావును పూలమాలలతో ఆమె సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు విజయసారధి, మండల మహిళా అధ్యక్షురాలు వై.లక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఈడే నిర్మల, మట్టా లక్ష్మి, పాపానాగేశ్వరావు, తొమ్మండ్రురమేష్, అచ్యుత శివాజీ,నక్కాపండు, చిన్నీ నాగూయాదవ్, ముప్పిడి వెంకటరత్నం, మద్దూరి నాగేశ్వరావు, కండెపు రామకృష్ణ, తాడిగడప శ్రీనివాసరావు, వల్లూరిశేషగిరి, బళ్ళనాని, గుడిశే వీరాస్వామి, పెనుమాక వెంకటరత్నం, చెల్లారి రామశ్రీనివాస్, ప్రగడ వెంకటేశ్వరావు, డాక్టరు సూర్యచంద్రరావు, పిచ్చుకల ప్రసాద్, ఎస్.లక్ష్మనరావు తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తానేటి వనిత, ఇతర నాయకులు

కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం



కొవ్వూరులో కోటి సంతకాలు సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తలారి వెంకట్రావు, పార్టీ నాయకులు

- మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడంపై కోటి సంతకాల సేకరణ
- వైఎస్సార్ సీపీ నియోజక వర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

తాళ్లపూడి(కొవ్వూరు): ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజా ఉద్యమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నియోజక వర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరులోని పార్టీ కార్యాలయం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను ఆయన పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం సంతకాల సేకరణను తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను టీడీపీ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టిందన్నారు. దీనివల్ల పేదలకు వైద్య విద్య అందనంత భారమవుతుందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు గ్రామ స్థాయి నుంచి 45 రోజుల పాటు సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు మంచి జరిగే కార్యక్రమంలో మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ పాల్గొనాలని పిలుపునిచ్చారు. నవంబర్‌లో జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌కు కోటి సంతకాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. లో వైఎస్సార్ సీపీ నియోజక వర్గ పరిశీలకులు గిరిజాల బాబు, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మున్సిపల్ వింగ్ కార్యదర్శి రుత్తల బాస్కరరావు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పరిమి సోమరాజు, ఎంపీపీలు పోశిరాజు, వీరాస్వామి, పట్టణ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, మండల అధ్యక్షుడు వెంపాటి సురేష్, నాయకులు లక్ష్మణ రావు, వీరన్న, సాయిగీత, తులసీ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి బాధ్యత గుర్తు చేస్తాం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు



నల్లజర్లలో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు

నల్లజర్ల: ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం తన బాధ్యతను మరిచి పాలన సాగిస్తే, ప్రశ్నించే ప్రతి పక్షంపై మాటల దాడి చేసి అణచాలని చూస్తే తప్పకుండా ఎదురిస్తాం, ప్రభుత్వ బాధ్యతను గుర్తు చేస్తామని తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు , మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. శుక్రవారం నల్లజర్లలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తామన్న విషయంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి పక్కకు తప్పుకొని ప్రైవేటీకరణ దిశగా చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, వైద్య విద్య అందించాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు కాగా ఏడు కళాశాలలు తరగతులు ప్రారంభిస్తే శాసన సభ స్పీకర్ ఆ స్థాయిలో ఉండి నర్సీపట్నంలో మెడికల్ కళాశాలకు జీఓ లేదని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికార మదంతో ఆయన కళ్లకు హ్రస్వ దృష్టి వచ్చిందేమోనన్నారు. ఈ విషయాన్ని గురువారం పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ ప్రాంతానికి వెళ్లి కళాశాల మంజూరు జీవోతో పాటు భూములు సేకరణ, భవనాల నిర్మాణాలు కళ్లకు కట్టినట్టు ప్రపంచానికి, ఈ రాష్ట్ర ప్రజలకు, ఆ నియోజకవర్గ శాసన సభ్యులకు చూపించారన్నారు. బాధ్యత రహితంగా పరిపాలన సాగించే పాలకులకు కోటి సంతకాల సేకరణ ద్వారా కళ్లు తెరిపించే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజా ఉద్యమాలే సమాధానాలు అన్నారు. ఈ కళాశాలల ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమంగా చేపడుతున్నట్టు చెప్పారు. నవంబరు 24వ తేదీ వరకు రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు. ఆయనతో పాటు మండల కన్వీనర్ వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, మహిళా విభాగం అధ్యక్షురాలు యజ్జవరపు లక్ష్మి, నాయకులు వెంకరత్నం, సయ్యద్ మునాఫ్, నక్కా పండు, రామశ్రీనివాస్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి



దేవరపల్లిలో ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఏఓ

దేవరపల్లి: సార్వా సీజన్‌లో పండించిన ధాన్యం కొనుగోలుకు సిబ్బంది సిద్ధం కావాలని మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ సిబ్బందికి సూచించారు. సార్వా ధాన్యం కొనుగోలుపై రైతు సేవా కేంద్రాల సిబ్బంది, సొసైటీల కార్యదర్శులు, పీపీసీ టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కస్టోడియన్ అధికారుల(వీఆర్వోలు)కు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఏఓ కమల్‌రాజ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా పరిష్కరించాలనే అంశంపై చర్చించారు. టెక్నికల్ అసిస్టెంట్లు ధాన్యం శాంపిల్స్‌ను సరైన పద్ధతిలో సేకరించాలని, దీని ద్వారా ఆర్ఎస్‌కే, మిల్లుల మధ్య తేమ శాతంలో వచ్చే వ్యత్యాసం వల్ల వచ్చే సమస్యలను నివారించవచ్చునని ఆయన తెలిపారు. గ్రామంలో పండిన ధాన్యానికి అవసరమైన గోనె సంచులను ముందుగానే అంచనా వేసి వాటిని రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన అన్ని పరికరాలను, తేమశాతం మీటరు, కంప్యూటర్లు, ప్రింటర్లు, రిజిస్టర్లు, ఇతర పరికరాలను సిద్ధంగా చేసుకోవాలని ఆయన తెలిపారు. కచ్చితంగా రిజిస్టర్లు నిర్వహించి, శాంపిల్స్ డిస్‌ప్లే చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, మండల సరఫరా అధికారి ఎ.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనం ప్లేట్ల పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న పల్లారావు, రోటరీక్లబ్ సభ్యులు

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు శుక్రవారం అందజేశారు. మాజీ సర్పంచ్ అయినీడి సత్యవతి జ్ఞాపకార్థం కుమారుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు ఆర్థిక సహాయంతో ప్లేట్లు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు మీసాల హరిప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డి.శ్రీరామ్‌ప్రతాప్, సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్, యాసరపు రామకృష్ణ, పొన్నా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు భూమిలో ఇంకేలా చర్యలు

నిడదవోలు రూరల్: ఇంట్లో నుంచి బయటకు వచ్చే మురుగునీరు వెంటనే భూమిలో ఇంకేలా మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్టు డ్వామా పీడీ నాగమహేశ్వరరావు అన్నారు. ఉనకరమిల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మ్యాజిక్ డ్రెయిన్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగమహేశ్వరరావు మాట్లాడుతూ ఉనకరమిల్లిలో ప్రయోగాత్మకంగా మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టామని, ఖర్చు తక్కువతో పాటు మురుగు కాల్వల సమస్యకు పరిష్కారం లభిస్తోందన్నారు. ఏపీఓ ఆకుల సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, మాస్టర్ జీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టైమింగ్ బెల్ అందజేత

నిడదవోలు: తిమ్మరాజుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అడ్డాల ప్రభాకర్ ఆర్థిక సాయంతో ఆటోమేటిక్ టైమింగ్ బెల్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మీసాల శివరామ హరిప్రసాద్, కార్యదర్శి దారపురెడ్డి ప్రతాప్, అయినీడి పల్లారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, ఎండి ఫయాజ్, అడ్డాల యాసరపు రామకృష్ణ, పొన్నా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి



నల్లజర్లలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం కోమలి చిత్ర

నల్లజర్ల: నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను బాలికలు ధైర్యంగా ఎదుర్కోవాలని నల్లజర్ల హైస్కూలు హెచ్‌ఎం సీహెచ్ కోమలిచిత్ర అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికా వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. లింగవివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందాలన్నారు. కుటుంబ అండ ప్రతి ఆడపిల్లకు అవసరమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శివకుమారి, ఎం.శాంతవల్లీ, దేవి, కె.ప్రేమావతి, టి.పద్మావతి, ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు.



యర్నగూడెం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీడీపీఓ మమ్మి

దేవరపల్లి: అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని హైస్కూళ్లలో నిర్వహించారు. యర్నగూడెం బొల్లిన గంగరాజు జిల్లా పరిషత్ హైస్కూల్, దుద్దుకూరు రంగరాయ జిల్లా పరిషత్ హైస్కూల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. సీడీపీఓ మమ్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, బాలల హక్కులు, పోక్సో చట్టం, మహిళా సాధికారత, బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు యు. చంద్రరావు, పి.వీర్రాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు బి.విజయశాంతి, ఎం.శశికళ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగల్లు: ఐసీడీఎస్ చాగల్లు సెక్టార్ పరిధిలోని చాగల్లు జెడ్పీ హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు బాలిక విద్య ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీవీ పద్మావతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

అమృత్ భారత్ పనుల పరిశీలన



నిడదవోలు రైల్వేస్టేషన్‌లో పనులు పరిశీలిస్తున్న డీఆర్‌ఎం శ్రీమోహిత్ సొనాకియా

నిడదవోలు: విజయవాడ–రాజమహేంద్రవరం నగరాల మధ్య కీలకమైన జంక్షన్‌గా ఉన్న నిడదవోలు రైల్వేస్టేషను అమృత్‌భారత్ పథకంలో మెరుగైన సదుపాయలు కల్పిస్తునట్టు దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం శ్రీమోహిత్ సొనాకియా అన్నారు. అమృత్ భారత్ పథకంలో రూ.28 కోట్లతో చేపడతున్న నిడదవోలు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైల్వేస్టేషన్‌లో పలు ఆధునీక సౌకర్యాల పనులు పరిశీలించిన అనంతరం అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పనుల పురోగతిపై ప్రజాభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు డీఆర్‌ఎంను కలిసి వినతిపత్రాలు అందించారు. ఎల్‌టీటీ, జన్మభూమి, కొకినాడ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరుతూ సీపీఎం నాయకులు జువ్వల రాంబాబు వినతిపత్రం అందించారు.

పిక్కలు పీకేస్తున్నాయి..!

- విచ్చలవిడిగా వీధి కుక్కల సంచారం
- జనంపై దాడి.. ఆసుపత్రుల్లో కేసులు
- నియంత్రణలో అధికారులు విఫలం
- గుంపులుగా సంచరిస్తున్న శునకాలు



నిడదవోలు: గ్రామాల్లో శునకాలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ జనంపై దాడికి దిగుతున్నాయి. నడిచి వెళ్తున్న వాళ్ల కాళ్ల పిక్కలను పీకేస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నియోజవర్గంలో నిడదవోలు పట్టణంతో పాటు నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో వీధికొక్కల సంచారం ఎక్కువైంది. దీంతో కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకు

జనవరి నుంచి ఇప్పటి వరకు కుక్కకాటు కేసుల వివరాలు ఇలా..

ఏరియా	కుక్క కాటు కేసుల సంఖ్య
నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి	609
నిడదవోలు అర్బన్ హెల్త్ సెంటర్	11
సమిశ్రగూడెం పీహెచ్‌సీ	236
తాడిమళ్ళ పీహెచ్‌సీ	187
పెరవలి పీహెచ్‌సీ	355
కానూరు పీహెచ్‌సీ	169
ఉండ్రాజవరం పీహెచ్‌సీ	63



ఉండ్రాజవరం పీహెచ్‌సీలో కుక్కకాటుకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

పెరుగుతోంది. అధికారులు వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని చేపడుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం ఫలితం ఉండడం లేదు. పట్టణంలో వార్డుల్లో, సంతమార్కెట్లో వీధి కుక్కలు పెరగడంతో ఎక్కడబడితే అక్కడే గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గతంలో పట్టణంలోని గాంధీనగర్ మూడో వీధిలో ఆడుకుంటున్న చిన్నారులపై పిచ్చికుక్క దాడి చేయడంతో ఐదుగురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. తమ పిల్లలను రక్షించుకోవడానికి వెళ్లిన తల్లులపై కూడా ఆ కుక్క దాడి చేసి గాయపరిచింది. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలపై వీధి కుక్కల దాడులు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. దాడుల్లో గాయపడిన వారు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. రోజుకి 20 నుంచి 30 వరకు కేసులు నమోదు అవుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నారు. కొంతమంది నాటు వైద్యంపై ఆధారపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుక్క కాటుకు జిల్లేడు పాలు పోయడం వంటి నాటు వైద్యం చేయడంతో ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితిని తెచ్చుకుంటున్నారు. ఇంజక్షన్లు వేయించుకోవాలని తెలియకపోవడంతో వారు నిర్లక్ష్యంతో నాటువైద్యంపై ఆధారపడుతున్నారు.

కుక్క కాటును నిర్లక్ష్యం చేస్తే..

వీధి కుక్కల సంచారంతో ప్రజలు భయపడుతున్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఏ వీధికి వెళ్లిన వీధి కుక్కల పదుల సంఖ్యలో కనిపిస్తున్నాయి. ప్రధాన హోటళ్ళు, మాంసం, చేపల దుకాణాల వద్ద వీటి సంచారం ఎక్కువగా ఉంటుంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు విద్యార్థులు, పిల్లలు, మహిళలు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్నారు. కొందరు వీధి కుక్కలను సైతం ఆహారమిచ్చి పెంచుతున్నారు. అయితే కుక్కే కదా కరిచింది తినే ఆహారంలో పత్యం పాటిస్తే సరిపోతుందిలే అనుకుంటే ప్రాణాలే పోగొట్టుకునే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణికులు, విద్యార్థులు, వాహనదారులపై వీధి కుక్కల దాడులు ఈ మధ్య కాలంలో అధికమయ్యాయి. వీధుల్లో సంచరిస్తున్న కుక్కల సంచారం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో కనీసం 20 నుంచి 30 వరకు వీధి కుక్కలు సంచారం ఎక్కువ అవ్వడంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో వీధుల్లో సంచరిస్తూ అరుపులతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

ర్యాబిస్ వ్యాధి లక్షణాలు

- జ్వరం, తలనొప్పి, విరోచనాలు, వాంతులవుతాయి.
- కాలు చేతులు పడిపోవడం, పక్షపాతం, పిచ్చిపిచ్చిగా మాట్లాడడం వంటి లక్షణాలు ఉంటాయి.
- మధుమేహం, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు వ్యాక్సిన్ డోస్ తీసుకోవాలి.

జాగ్రత్తలు ఇలా

- కుక్క కరవగానే వీలైనంత త్వరగా పై నుంచి నీరు ధారగా ఓ ప్రవాహంలా కింద పడుతుండగా అంటే కుళాయి కింద గాని లేదా మగ్గుతో నీళ్లు పోస్తూ గాని గాయమైన భాగాన్ని సబ్బుతో కనీసం 15 నిమిషాలు శుభ్రంగా కడగాలి
- గాయానికి ఎలాంటి కట్టు కట్టకూడదు. ఓపెన్ గానే ఉంచాలి. కుక్కకాటుకు ఆహార నియమాలు ఏమీ లేవు.
- కరిసిన కుక్కను పదిరోజులపాటు గమనించాల్సి ఉంది. కుక్క ఆరోగ్యంగా ఉంటే గాయపడిన వారు భయపడనక్కర్లేదు. వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి.
- గాయానికి ఎప్పటికప్పుడు డ్రెస్సింగ్ చేయించాలి. ఏఆర్‌వీ వ్యాక్సిన్ 0, 03, 07, 14 రోజుల్లో ఒక డోస్ చొప్పున తీసుకోవాలి.
- కుక్కకాటుతో ర్యాబీస్ వచ్చే అవకాశాలు ఎక్కువగా కాబట్టి పైన పేర్కొన్న ప్రథమ ముగిసిన వెంటనే మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లాలి.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిడదవోలు డివిజన్
90102 23729 (కొవ్వూరు) 90100 51493 (నిడదవోలు)
79956 78554 90100 68395 (గోపాలపురం)
Office mail : tpgadvt@gmail.com